

28న మండపేటలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-అమలాపురం

రామచంద్రపురం, మండపేట పరిధిలోని నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 28న మండపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ మండపేటలో జరిగే జాబ్‌మేళాను ఆ ప్రాంతం సమీపంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. 12 కంపెనీలకు సంబంధించిన సుమారు 950 ఖాళీలు భర్తీ చేయడానికి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెసి ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు, జిల్లా ఉపాధి కల్పనాధికారిని వి.వసంత లక్ష్మి, రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ డిఎస్‌డి ఒ.లోకమాన్, ఎడి డి ఎస్‌డి ఇ.నాగబాబు, వికాస మేనేజర్ రమేష్ డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన'లో ప్రజా సమస్యల పరిష్కారం

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- 225 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-అమలాపురం

అర్జీదారుల సమస్యల పట్ల సకాలంలో స్పందించి నిర్ణీత గడువులోగా సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు పూర్తిగా చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా స్థాయి అధికారులు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్య క్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబులు అర్జీదారుల నుంచి సుమారు 225 అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతతో కూడిన రీతిలో పూర్తిస్థాయి పరిష్కార మార్గాలు అర్జీదారులకు చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్పందన కార్యక్రమం లో ఆయా శాఖల వారీగా అందిన అర్జీలపై క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారణ చేపట్టి ఫోటోలతో సహా నివేదికలను అప్లోడ్ చేస్తూ నాణ్య తతో పరిష్కార మార్గాలు చూపా లన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీదారుని సంతప్తే ధ్యేయంగా ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక స్పందన, స్పందనకు మెరుగైన కార్యక్రమంగా అమలు కాబడు తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు వివిధ శాఖల అధికారులు తమ లాగిన్ కు వచ్చిన అర్జీలను సకాలంలో విచారించి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తూ గడువు దాటిన అర్జీలు లేకుండా రీఓపెన్ ఆస్కారం లేకుండా అర్జీల పరిష్కార సరళిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ఆయన మండల తహశీల్దార్లతో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో పురోగతిపై సమీక్షించారు. ఇంటింటి సర్వే ప్రక్రియ నేటితో ముగియనున్నదనివెంటనే డేటా ఎంట్రీ ప్రారంభించి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. బిఎల్ఒ యాప్ లో డేటా ఎంట్రీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు ఒకే డోర్ నెంబర్ లో పది మంది పైబడి ఓటర్ ఉండకుండా ఎన్నికల సంఘం నిబంధనలను అమలు పరచా లన్నారు 18 నుంచి 20 మధ్య వయసుగల యువత యువకులు వివిధ కళాశాల్లో విద్యనభ్యసిస్తున్న వారిని గుర్తించి నూటికి నూరు శాతం ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ సంబంధించి వరి నాట్లు వేసిన సమయాలను వ్యవసాయ అధికారులు అడిగి తెలుసుకుని ఆయా వరి పంట దిగుబడులను సమయాలను తెలుసుకొని ధాన్యం సేకరణ కొరకు ముందస్తుగా చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ఆయన సమీక్షించారు.కార్యక్రమంలో జిల్లా గహ నిర్మాణ సంస్థ అధికారి సిహెచ్.బాబురావు, పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇలు కె.చంటిబాబు, సిహెచ్ ఎన్వి.కృష్ణారెడ్డి, డిఇఒ ఎం.కమల కుమారి, డిసిఒ రాధాకృష్ణారావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వరరావు, డిఎస్ఓ ఎ.పాపారావు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, మత్స్యశాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, డిఎంఅండ్‌హెచ్ఒ ఎం.దుర్గారావు దొర ఎ వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

టెండర్ ఆలస్యంపై జెసికి వినతి

ఆలమూరు: గడప..గడపకూ మన ప్రభుత్వంలో మంజూరైన రూ.20 లక్షల నిధుల టెండర్‌లో జరుగుతున్న ఆలస్యంపై గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు సోమవారం జిల్లా స్పందనలో కార్యక్రమంలో జెసి ఎస్.నుపూర్ అజయ్‌కి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేయడంతో రూ. 20 లక్షలు నిధులు మంజూరు చేయగా వీటిని సిసి రోడ్డు నిర్మాణానికి పంచాయతీ తీర్మానం చేసిందన్నారు. అయితే ఈ నిధులకు టెండర్ పిలవడంలో మూడు నెలలుగా యంత్రాంగం ఆలస్యం చేస్తున్నారని సర్పంచ జిల్లా జెసికి వినతిపత్రం అందజేశారు. సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జెసి స్పందించి టెండర్ ఆలస్యంపై విచారణ చేసి, వెంటనే టెండర్ పిలిచి సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని పంచాయతీ అధికారులకు సూచించినట్లు సర్పంచ్ తెలిపారు.

ముంపునకు గురవుతున్న వరిచేలు

మండపేట: మండలంలోని జడ్.మేడపాడు లాకుల సమీపంలో వున్న సుమారు 100 ఎకరాల్లో పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ ఆయకట్టు కింద వున్న పొలాలకు నీరందడంలేదని పరిమితికి మించి నీరు కాలువకు వదలడంతో చేలల్లోని మురుగునీరు బయటకు వెళ్లకపోవడంతో మురుగునీరు వెళ్లవలసిన కాలువలు సంవత్సరాల తరబడి పూడిక తీయకపోవడంతో కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయి నీరు బయటకు వెళ్లని నేపథ్యంలో తమ వరిచేలలో నీరు ఉండిపోవడంతో వరి మునిగి నారుమళ్లు కుళ్లిపోతున్నాయన్నారు. దీంతో పంటకు నష్టం కలుగుతుందని అనేకమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదే గ్రామంలో రామచంద్రా రైసుమిల్లు సమీపంలోనిలో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా శాశ్వత పరిష్కారం చూపించడం లేదని గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేశారు.

సచివాలయాల ద్వారా సంక్షేమ పాలన

ప్రజాశక్తి-మామిడికుదురు

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు, సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ అన్నారు. గోగన్నమఠంలో ఎంజి ఎన్‌ఆర్ఇజిఎస్ నిధులు రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని సర్పంచ్ అల్లు విజయలక్ష్మితో కలసి సోమవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, సర్పంచులు అడ బాల తాతకాపు, బళ్ళ శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి భూపతి రాజు లక్ష్మి, సొసైటీ ఛైర్‌పర్సన్ సాయి నరసింహ వర్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సూరిశెట్టి బాబి, రాజోలు ఎఎంసి ఛైర్‌పర్సన్ జి.రోజారమణి, ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, కె.శ్రీధర్ పంచాయతీ కార్యదర్శి పిఎస్‌విఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ ప్రారంభంలో ఎంఎల్ఎ, సర్పంచ్‌లు

28న జెఎసి ఆధ్వర్యాన మహా ధర్నాకు పిలుపు

జెఎసి నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి తాపేశ్వరం రోడ్డు దుస్థితి కారణంగా నాలుగేళ్లుగా అనేక ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నా అధికార పార్టీ నాయకుల ఉదాసీన వైఖరిలో ఏ మార్పు రావడం లేదని జెఎసి నాయకులు అన్నారు. సోమవారం తాపేశ్వరంలో జెఎసి నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తాపేశ్వరం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన

ఈ సమావేశంలో దూళి జయరాజు మాట్లాడుతూ ఈ నెల 28న మహాధర్నాకు పిలుపునిచ్చామన్నారు. ఈ రోడ్డులో ప్రయాణిస్తుండగాచోటుచేసుకున్న ప్రమాదాల కారణంగా వందలాది మందికి తీవ్రగాయాలబారిన పడ్డారన్నారని, కొంత మంది చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇవన్నీ అధికార నాయకులు, ఆ పార్టీ అధిష్ఠానం దష్టికి వెళ్తున్నా పట్టించుకోక పోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రోడ్డు సాధించుకోవడానికి వచ్చే సోమవారం మహాధర్నాకు పిలుపునిచ్చామని ఆ రోజున నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా జనం తాపేశ్వరం గ్రామానికి తరలివచ్చి ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు దిగివచ్చేలా చేయాలని జయరాజు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు కుంచే ప్రసాద్, గోసాల ప్రసాద్, చుక్కన సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి నాయకులు

దళిత యువకునిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-అమలాపురం

అక్రమ కేసులతో దళిత యువకునిపై కడియం ఎస్ఐ శివాజీ అమానుషంగా దాడి చేయడాన్ని టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్‌ఛార్జి హరీష్ బాలయోగి ఖండించారు. ఈ మేరకు స్థానిక కార్యాలయం నుంచి సోమవారం ప్రకటన విడుదల చేశారు. అపస్మారక స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లేనిపోని కేసులతో నిత్యం వేధిస్తున్నారని విమర్శించారు. అణగారిన వర్గాలకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని, బాధ్యులైన ఎస్ఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




దాత పురుషోత్తమరావు నిర్మిస్తున్న గ్రంథాలయం

గ్రంథాలయ, కళా వేదిక నిర్మాణానికి దాత సహకారం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళావేదిక, రథం వీధిలో గ్రంథాలయంను విద్యాదాత, వ్యాపారవేత్త, పోరస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత నామాల పురుషోత్తమరావు సహకారంతో నిర్మితమవుతున్నాయి. సోమవారం పురుషోత్తమరావు అనంతలక్ష్మి దంపతులు నిర్మాణ పనులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తని విద్యార్థులు శ్రద్ధగా చదువుకున్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రూ.1.70కోట్లతో గ్రామంలోని పాఠశాలలో 12 అదనపు తరగతి గదుల నిర్మాణం, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి రూ.2లక్షల నగదు బహుమతి అందజేత తదితర వాటితో విద్యాభివద్ధికి సహకారం అందిస్తున్న పురుషోత్తమరావు దంపతులకు గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట రిటైర్డ్ ఉపాధ్యాయులు గెడా శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముంగర వెంకట్రాజు తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'



ఇంటింటికీ సంక్షేమ పథకాల లబ్ధి



గడప..గడపకూ కార్యక్రమంలో పినిపే శ్రీకాంత్, నాయకులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఇంటింటికీ సంక్షేమ పథకాలను సిఎం జగన్ అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగుల నింపుతున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. చల్లపల్లి పంచాయతీ ఊరపేటలో సోమవారం నిర్వహించిన గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ లు ఇసుక పట్ల జయమణి, పెయ్యల రాజ్ కుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బద్రి బాబ్జి, పినిపే జయరాజ్, ఎఎంసి వైస్ ఛైర్మన్ బడుగు మేరీ కుమారి, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షులు మానే శ్రీను,యువజన విభాగం మండల అధ్యక్షులు ఒగూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరాలయానికి రూ.4 కోట్ల నిధుల విడుదల

ప్రజాశక్తి-రామచంద్రపురం

పంచారామ క్షేత్రం ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయానికి పురావస్తు శాఖ విభాగం నుంచి రూ. 4 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి ద్రాక్షారామం దేవస్థానానికి రూ.నాలుగు కోట్ల నిధులను విడుదల చేయించడంలో కృషి చేసిన అమలాపురం ఎంపీ చింతా అనురాధకు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, బోసు తనయుడు వైసిపి యువనేత పిల్లి సూర్యప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. భీమేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి పి.తారకేశ్వరరావు ఎంపీ చింతా అనురాధకు కృతజ్ఞతలు తెలియజేశారు. పురావస్తు శాఖ మంజూరు చేసిన నిధులతో భీమేశ్వరాలయం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు.



ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయం

కేదార్లంకలో తాగునీరు సరఫరా

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని లంక గ్రామాలైన కేదార్లంకలో సోమవారం తాగు నీరు సరఫరా చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు కుళాయిల ద్వారా తాగునీరు అందించే మోటారు మరమ్మతులకు గురవడంతో మూడు రోజులుగా సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు . దీంతో కొత్త మోటారు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించడం ద్వారా సమస్య పరిష్కరించినట్టు గ్రామ కార్యదర్శి నరసింహారావు తెలిపారు.



తాగునీరు సరఫరా కోసం ఏర్పాటు చేసిన కొత్త మోటారు

మహిళల రక్షణ చట్టాలపై అవగాహన



సమావేశానికి హాజరైన విద్యార్థినులు తదితరులు



మాట్లాడుతున్న దిశ డిఎస్‌పి మురళీమోహన్

ప్రజాశక్తి-అమలాపురం

మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా దిశా డిఎస్పి మురళీమోహన్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్‌పి శ్రీధర్ ఉత్తర్వుల మేరకు, అడిషనల్ ఎస్‌పి ఖాదర్ బాషా పర్యవేక్షణలో మహిళ రక్షణ, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ చట్టాలు, చైల్డ్ పొర్నోగ్రఫీ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్ అబ్యూస్ సైబర్ క్రైమ్స్ మొదలుగు విషయాలపై జిల్లా దిశా డిఎస్‌పి మురళీమోహన్, అయినవిల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో అయినవిల్లి మండలం ముక్తేశ్వరం గ్రామంలోని జెడ్‌పి హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్‌పి మురళీమోహన్, సిబ్బంది, అయినవిల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్కూల్ హెచ్‌ఎం, టీచర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా బండారు సంజీవ్ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-కొత్తపేట

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకులు బండారుసంజీవ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడపాలెం గ్రామంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేయించారు. అనంతరం బండారురాజేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు మరియు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి దుప్పట అందజేస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలో దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో దోమల నివారణ చర్యలలో భాగంగా ఫాగింగ్ చేస్తున్నట్లు మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ పి.లావణ్య సోమవారం తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, కమిషనర్ టి.రామకుమార్ ఆదేశాల మేరకు ఒకటవ వార్డు నుంచి 30వ వార్డు వరకు దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు.



మాట్లాడుతున్న మండల టిడిపి అధ్యక్షులు

'ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి ఆరోపణలు అవాస్తవం'

ప్రజాశక్తి-ఆత్రేయపురం

డబ్బులు ఇచ్చి పదవులు చేపట్టారని తమపై కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న ఆరోపణలు అవాస్తవని వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మన్లు కరటూరి తోటకూర సుబ్బరాజు మరియు మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు అన్నారు. సోమవారం టిడిపి అధ్యక్షులు స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ పదవిని డబ్బులు ఇచ్చి పొందామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నామినేటెడ్ పదవులను అమ్ముకునే సంస్కృతి టిడిపిలో లేదన్నారు. పార్టీలో మా సర్వీస్ చూసి పదవులు ఇచ్చారన్నారు. టిడిపి హయాంలోనే ఆలయ అభివృద్ధికి బాటలు వేశామన్నారు. మాస్టర్ ప్లాన్, ప్రకారమండపానికి అనుమతులు, పార్కింగ్ స్థలం అభివృద్ధి టిడిపిలో హయంలోనే చేశామన్నారు. దేవాలయాల మీద రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో, ముదునూరి సుబ్బరాజు, సత్యనారాయణ రాజు, సాగి చక్రవర్తి వర్మ, శ్రీనివాసరాజు, పమ్మి వెంకటరావు, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు

'ఆర్‌పిఐ' బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కాట్రేనికోన

గ్రామస్థాయి నుంచి భారత రిపబ్లికన్(ఆర్‌పిఐ)పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలేని ఆ పార్టీ జిల్లా గౌరవ అధ్యక్షులు దడాల రామకృష్ణ అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి అధ్యక్ష తన ఆర్‌పిఐ పార్టీ మండల సర్వసభ్య సమావేశం సోమవారం కాట్రేనికోనలో నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన తీసుకురా వాలని అన్నారు. అనంతరం కాట్రేనికోన మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కలకట రమణ, ఉపాధ్యక్షునిగా మోకా సత్తిబాబు, ప్రధాన కార్యదర్శిగా మోకా ఆనందకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మచ్చ శ్రీను, కోశాధికారిగా వడ్డి ప్రసన్న కుమార్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆర్‌పిఐ జిల్లా కార్యదర్శి చీకురుమల్లి శ్రీనివాస్, మోకా కృష్ణమూర్తి, గడ్డి ప్రసాద్, దాసరి సుబ్బారావు, మట్టపల్లి నాగేశ్వరరావు, చీకురుమల్లి కృష్ణమూర్తి, నాతి జగన్నాథరావు, వి.సుబ్బారావు, కె.పెదవెంకట రమణ, కాశి శివప్రసాద్ పాల్గొన్నారు.

పేరూరు సర్పంచ్‌కు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ ను సోమవారం ఆమె స్వగృహంలో పలువురు సర్పంచ్ లు పరామర్శించారు. ఇటీవల ఆమె తీవ్ర అనారోగ్యానికి గురై ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళుతున్న సందర్భంగా అరుణ ను పలువురు సర్పంచ్ లు పలకరించారు. ఆరోగ్య సంబంధిత సూచనలు చేసి, త్వరగా కోలుకోని ప్రజాసేవ చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తాండవపల్లి సర్పంచ్ గంగుమల్ల ఏసుబాబు,రెడ్డిపల్లి సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్,బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు, నడిపూడి సర్పంచ్ చెల్లుబోయిన నాని,దాసరి డేవిడ్, సిలి సంసోన్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ అరుణను పరామర్శిస్తున్న పలువురు సర్పంచ్‌లు

ఆక్వా సాగుతో భూగర్భజలాలు కలుషితం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆత్రేయపురం గ్రామం పెద్దపేటలో ఆక్వా సాగుతో భూగర్భజలాలు కలుషితమై తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని వాటిని తొలగించాలంటూ ఎంపిడిఒ నాతి బుజ్జికి సోమవారం పెద్దపేట వాసులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొయ్యల చెరువుల వల్ల భూగర్భ జలాలు కలుసుతమై ఆ నీటిని తాగి రోగాలు బారిన పడుతున్నామన్నారు. వెంటనే రొయ్యల చెరువులను తొలగించిన తరువాతే మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయాలని వారిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాలబత్తుల సీత, కాలాబత్తుల చిన్నారి, కాకి లక్ష్మి, లంబా నాగమణి, మొసలి కాంతలక్ష్మి, యాలంగి ధర్మారావు, నేరెడుమిల్లి సత్యవతి, బండి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న పెద్దపేట వాసులు

అంగన్‌వాడీ పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్‌వాడీ ఆయా పోస్టులు ఖాళీలు ఏర్పడగా వాటికి దరఖాస్తు చేసుకోవాలని సూపర్‌వైజర్ అనురాధ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. కె. గంగవరం మండలంలోని కూళ్ల పంచాయతీ పరిధిలో గల నరజాడ గ్రామంలో ఆయా పోస్టుకు, అదేవిధంగా దంగేరు గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ సెంటర్‌కు ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

నరజాడను ఒసి మహిళకు, దంగేరు పోస్ట్ ఎస్‌సి మహిళకు కేటాయించినట్లు ఆమె వివరించారు ఈనెల 19 నుంచి రామచంద్రాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. పోస్టులకు దరఖాస్తు చేసే మహిళలు స్థానికులై ఉండి పదవ తరగతి పాస్ అవ్వాలని, స్థానిక కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తులతోపాటు జతచేయాలని తెలియజేశారు.

నేరాలు ఘోరాలు



బోల్తా పడిన లారీ

లారీ బైకు ఢీకొని ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి -గోకవరం

లారీ బైకు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన తిరుమలాపాలెంలో సోమవారం చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామ శివారున కలప లారీ, బైకు ఢీకొనడంతో బైకుపై వెలుతున్న సామర్లకోటకు చెందిన గుకొలపురం శ్రీను (30) మిరియాల నాగు(29) అక్కడికక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట కెనాల్ రోడ్డులో సోమవారం వేట్లపాలెం సమీపాన రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వేట్లపాలెం వైపు నుంచి మేడపాడు వస్తున్న బైక్, ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొన్న ఈ ఘటనలో మేడపాడుకు చెందిన గరికపాటి జితేంద్రసాయి, కొంకుదురు గ్రామానికి చెందిన భార్యాభర్తలు పులి శ్రీను, దేవి గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

సివిల్ సప్లై గొడౌన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-గోపాలపురం

గోపాలపురం సివిల్ సప్లై గొడౌన్లో విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ అధికారులు సిఐ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దారు విజయ్‌కుమార్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా గోపాలపురం ఎంఎల్ఎస్ పాయింట్‌లో సోమవారం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా కందిపప్పు, పంచదార, రేషన్ బియ్యం, పామాయిల్ నూనెతో పాటు వివిధ తనిఖీల్లో అక్రమంగ తరలించే క్రమంలో సీజ్ చేసి భద్రపరిచిన పిడిఎస్ రైసులో తేడాలు గుర్తించేందుకు సమగ్రంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనికీల్లో 150 కేజీల బియ్యం, 70 కేజీల కందిపప్పు లెక్కల ప్రకారం స్వల్ప తేడాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీనిపై సివిల్ సప్లై డిఎమ్‌కు నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో హెచ్‌సి జీవానందం, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జ్ (డి.టి) వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ లోవ కుమార్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కోసం ధర్నా

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్



ధర్నా చేస్తున్న రైల్వే కార్మికులు ఉద్యోగులు

రైల్వే ఉద్యోగులు సిబ్బందికి 2004 నుండి అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం సామర్లకోట సీనియర్ రైల్వే సెక్షన్ ఇంజనీర్, పబ్లిక్ వే కార్యాలయం వద్ద రైల్వే కార్మికుల ఉద్యోగులు ధర్నా ఆందోళన నిర్వహించారు. తక్షణమే నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని కోరుతూ రైల్వే ఎంప్లాయిస్ రైల్వే మజ్దూర్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తప్పుల తడకలుగా ఉన్న నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలని తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రైల్వే యూనియన్ నాయకులు, రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యపై భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని డిసిఎల్ కార్యాలయం వద్ద సోమవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1996లో కేంద్ర ప్రభుత్వం బిఒసి చట్టం చేసి, బోర్డును ఏర్పాటు చేసిందని, ఎపిలో 2009లో ఈ బోర్డు ఏర్పడిందని చెప్పారు. 2014 వరకు సంక్షేమ పథకాలు కార్మికుల అందుకున్నారన్నారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం, ఈనాటి జగన్ ప్రభుత్వం రూ.1700 కోట్ల బోర్డు నిధులను పక్కదారి పట్టించారన్నారు. బోర్డులో నిదులను వాడుకునే హక్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని, వాడుకున్న ప్రభుత్వాలు బోర్డుకి జమ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయడం లేదన్నారు. గంటా బేతాళుడు, చవ్వాకుల రాఘవ, బండారి బాబురావు, అడపా వీరభద్రరావు, మల్లవరపు రాజు, శ్రీపాదం సత్తిబాబు, వీర్రాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు

పైడాలో మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పటవలలోని పైడా గ్రూపు విద్యాసంస్థల ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, ప్రెసిడెంట్ బాదం బాలకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రవమంలో విద్యాసంస్థల డీన్ డాక్టర్ వీరభద్రరావు స్వాగత ఉపన్యాసం చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా బాదం బాలకృష్ణ మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా 87 సార్లు రక్తదానం చేశారని చెప్పారు. విద్యార్థులు ఈ వయసులో రక్తదానం చేయడం ప్రారంభిస్తే తప్పకుండా 100 సార్లు చేసి 100 మందికి ప్రాణదానం చేసి జీవితాలను కాపాడిన వారవుతార న్నారు. ఈ సందర్భంగా 80 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. విద్యాసంస్థల డిప్యూటీ డైరెక్టర్. రవీంద్రారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిబీల్ సురేష్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ నాయుడు, అధ్యాపకులు రమేష్, సుమ తదితరులు పాల్గొన్నారు



మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎచినరాజప్ప

టిడిపి పాలనలోనే రాష్ట్ర పురోభివృద్ధి

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధిస్తుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక 3వ వార్డు పరిధిలో సోమవారం జరిగిన మహాశక్తి సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టిడిపి అధినేత చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందన్నారు. ఈ సభలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, రంధి సత్యనారాయణ, తూతిక రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), ఎలిశెట్టి నాని, కందుల విశ్వేశ్వరరావు, మొయిళ్ల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ఐడియల్ కళాశాల వద్ద బస్ షెల్టర్ నిర్మించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఐడియల్ కళాశాల ఎదురుగా బస్సు సెంటర్ నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు సోమవారం ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, నగర నాయకులు సాహిత్, వాసు సంయుక్తంగా మాట్లాడుతూ కాకినాడ నుంచి రాజమండ్రి వయా సామర్లకోట, పెద్దాపురం, ఏలేశ్వరం గోకవరం మీదుగా వెళ్లే ప్రయాణికుల కోసం ఐడియల్ కాలేజీ ఎదురుగా ఆర్‌టిసి బస్ స్టాప్ ఏర్పాటు చేసిందని, కానీ అక్కడ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు విద్యార్థులు ఆరుబయటే నిలబడి ఎండకు, వానకు తీవ్ర అసౌకర్యానికి గురవ్వాల్సి వస్తోందన్నారు.

రైలు టిక్కెట్ రాయితీ పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

కేంద్ర ప్రభుత్వం వృద్ధులకు నిలిపివేసిన రైల్వే టికెట్‌లలో రాయితీలను పునరుద్ధరించాలని వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక రామారావు పేటలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల గౌరవంతో మెలగాలన్నారు. వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కె.పుష్పాంజలి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధుల సేవలను గుర్తించి ఆసుపత్రుల్లో వారికి అందించే వైద్య సేవలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు తమ కుటుంబంలోని వృద్ధుల పట్ల మానవత్వంతో మెలగాలన్నారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి ఎం.భాస్కర్‌రావు, కె.సుధాకర్, టి.సత్యనారాయణ, బి.నాగ కుమారి, వి.శ్యామల ప్రసంగించారు.

యానాం వార్తలు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరిలో జరిగిన భారీ బహిరంగ సభకు యానాం నుంచి పుదుచ్చేరికి ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లి అక్కడ పుదుచ్చేరి పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ వైద్యలింగం, మాజీ సీఎం నారాయణసామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్లాడి సత్తిబాబు, అర్దాని దినేష్, మల్లాడి వీరాస్వామి, దున్నా చక్రవర్తి, లంకే నాగూర్, అంజియ్య తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

26న పాఠశాలలకు సెలవు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పాలనాసంస్కరణల విభాగం ఈ నెల 27న 165 ఎల్‌డిసి, 55 స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి యానాంలో పది పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో పరీక్షకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను నిర్వహించడానికి ఈ నెల 26 శనివారం అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తూ ఎడ్యుకేషన్ జెడి విజి శివగామి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల అధిపతులు సాయం అందించాలన్నారు.

యానాంలో యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణ పరిధిలో ఒక యువతి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యుకెవి నగర్‌కు చెందిన మీసాల మౌనిక (22) తన స్వగృహంలో ఫ్యాన్‌కు చున్నీ బిగించి బలవర్మరణానికి పాల్పడిందన్నారు. ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు గమనించి ఆమెను యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినప్పటికే ఆమె మృతి చెందిందనట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఆత్మహత్యకు కారణాలపై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు.



వృద్ధులను సత్కరిస్తున్న సభ్యులు

వృద్ధుల సంరక్షణ పిల్లల నైతిక బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వృద్ధులు ఆరోగ్యంగా, సంతోషంగా, గౌరవప్రదంగా జీవించే విధంగా చూడాల్సిన నైతిక బాధ్యత పిల్లల దేనిని ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి ఎస్.శ్రీనగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు పెన్షన్లు ఇతరులకు ఆదాయ పన్ను రాయితీలు లభిస్తున్నా రైల్వేలో మాత్రం గతంలో ఉన్న రాయితీలను తొలగించడం బాధాకరం అన్నారు. ప్రతి ఐదుగురిలో ఒకరు ఒంటరిగా జీవిస్తుంటే, ప్రతి ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురవుతున్నారన్నారు. కుటుంబ సభ్యులే వృద్ధుల పాలిట శత్రువులుగా మారుతున్నారని అన్నారు. వద్దులు దూషణలతోపాటు శారీరిక హింసకు కూడా గురవుతున్నారని అన్నారు. నేడు మన దేశ జనాభాలో 11 శాతం మంది వృద్ధులు ఉన్నా సంరక్షణ లేదన్నారు. పాశ్చాత్య దేశాలు వద్దుల సంరక్షణకు దీటైన చట్టాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆర్థిక భద్రతను కూడా కల్పిస్తున్నాయని అన్నారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు వస్తే జాతీయ హెల్ప్ లైన్ 14567కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, రాజా, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.



అన్నదానంలోపాల్గొన్న జ్యోతుల నెహ్రూ

పేదల ఆకలి తీర్చడమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-జగ్గంపేట

పేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్డులోని ఎన్‌టిఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు బూరుగుపూడికి చెందిన కుంచే సీతారామయ్య ఆర్థిక సాయంతో అన్నదానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పల రాజు, మారి శెట్టి భద్రం, కొత్త కొండబాబు, వేములకొండ జోగారావు రాజపూడి బుల్లబ్బు చౌదరి, రాజు, రేణు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



మట్టి తవ్వేసిన సాగునీటిచెరువు

సాగునీటి చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

భావరంలో అక్రమంగా సాగునీటి చెరువుల్లో మట్టి తవ్వకాలు యథేచ్చగా సాగుతున్నాయి. గ్రామంలో కొంతమంది కబ్జాదారులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భావరం గ్రామ పరిధిలో ఉన్న కోనేటి వారి సాగునీటి చెరువులో వారం రోజులుగా మట్టిని అక్రమంగా తరలించుకు పోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన రైతులు నాగం విష్ణుమూర్తి, పదిలం బుచ్చిబాబులు మాట్లాడుతూ కోనేటివారి చెరువు వ్యవసాయం సాగుకు భయపడేదని అటువంటి చెరువులో మట్టిని జెసిబిల సాయంతో లారీల్లో తరలించకపోతున్నారన్నారు. గతంలో అధికారికంగా అనుమతులు తీసుకొచ్చామంటూ తప్పుడు పత్రాలు చూపించారన్నారు. అక్రమంగా మట్టిని తవ్వుతున్నారని వారిని అడ్డుకుంటే మాపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని రైతుల ఆరోపిస్తున్నారు. ఇక తాము చేసేదిలేక ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అక్రమ తవ్వకాలు నిలిపివేసి వ్యవసాయ సాగు నీటికి ఉపయోగపడేలా చెరువులను అభివృద్ధి చేయాలని రైతుల కోరుతున్నారు. దీనిపై ఇరిగేషన్ అధికారి టి శేషగిరి రావు ను వివరణ కోరగా సంఘనా స్థలానికి వచ్చి కోనేటివారి చెరువులు పరిశీలించామన్నారు. ఈ విషయమై అధికారికంగా పోలీస్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు అన్నారు.

సర్పంచ్ భర్త పెత్తనంపై వార్డు సభ్యుల నిరసన

ప్రజాశక్తి-కరప

పెనుగుదురు పంచాయతీ సర్వసభ్య సమావేశంలో భర్త పెత్తనంపై వార్డు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి మహిళ సర్పంచ్ అయిన రెడ్డిపల్లి మాధవి స్థానంలో ఆమె భర్త రమేష్ హాజరు కావడంపై గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శి సైతం సర్పంచ్ భర్తకు వంత పాడుతూ మీడియా వాళ్లు ఎందుకు వచ్చారంటూ మీడియా పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా వాళ్ళ గుర్తింపు కార్డు లు చూపించి పంచాయతీ లోకి రావాలి అని షరతులు పెట్టారు. మీడియా వాళ్ల కార్యాలయంలోకి రాగానే వారిని చూసి సర్పంచ్ భర్త బయటకి వెళ్లిపోయారు. సర్వసభ్య సమావేశానికి పంచాయతీ మెంబర్లు కాకుండా వైసిపి నాయకులు హాజరవడం, పంచాయతీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు కాకుండా వైసిపి నాయకులు సమాధానాలు చెప్పడంపై జనసేన వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండారు మురళి మాట్లాడుతూ గ్రామ అభివద్ధికి ప్రజలు ఎదుర్కొంట సమస్యలకు వార్డు నంబర్లు అడిగిన ప్రశ్నలకు అధికారులు సర్పంచ్ సమాధానం చెప్పకుండా బయట వైసిపి నాయకులు కలగజేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వలసపాకలో గ్రామసభ జరపాలని వినతి

ప్రజాశక్తి-కాకినాడరూరల్

వలసపాకల,వాకలపూడి రెండు గ్రామాలకు సంబంధించిన కోరమండల్ ఇంటర్నేషనల్ టెర్మినల్ లిమిటెడ్ పరిశ్రమ, పరిశ్రమవిస్తరణకు సంబంధించి కె.సత్యనారాయణరావు, పి.వీర కుమార్ వినతిపత్రాన్ని సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్‌కు అందజేశాఇరు.

అనంతరం మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ తక్షణమే వలస పాకల గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న ప్రజలందరికీ గ్రామ సభ జరపాలన్నారు. ప్రజలకు జవాబు దారిగా ఉండాలని కోరారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ టెర్మినల్ లిమిటెడ్ ప్లాంట్ విస్తరణ 19 ఎకరాల్లో రూ.710 కోట్ల వ్యయంతో ఒకటి కొత్త నానో ఎరువులు, నానో యూరియా లేదా నానో డిఎపి అభివృద్ధి చేస్తారని, మరొక పరిశ్రమ బొగ్గు ఆధారిత పవర్ ప్లాంటు అభివద్ధి కూడా జరుగుతుందని అన్నారు. ఈ రెండు ప్లాంట్ల వల్ల వాకలపూడి వలస పాకల చుట్టుపక్కల గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలతో అనేక ఇబ్బందులు పడతారన్నారు.

ఈ పరిశ్రమల వల్ల కెమికల్, బొగ్గు, ధూళి వలన విషం చిమ్ముతుందని అన్నారు. ఇప్పటికే సముద్రపు లో చేపలు, వ్యవసాయం దెబ్బతిన్నాయి. ఇప్పటికే సూర్యారావుపేటలో పరిశ్రమల వల్ల చుట్టుపక్కల కాల్షియం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు వలస పాకల గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తు తరాల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని తక్షణమే వలస పాకల గ్రామంలో దండోర వేయించి గ్రామ సభ వలస పాకుల పంచాయతీలో వాచ్ పార్టీ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

'మహాశక్తి'తో మహిళలకు ఉజ్వల భవిత

ప్రజాశక్తి-పెదపూడి

అన్ని రంగాల్లో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలని టిడిపి అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో మహాశక్తి పథకాలు ప్రకటించారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్యకుమారి అధ్యక్షతన మండలంలో కుమార ప్రియం గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్ళి టిడిపి మేనిఫేస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ సంక్షేమం పేరుతో దోపిడీ చేస్తోందని ఆరోపించారు. అసలైన సంక్షేమం టిడిపితోనే సాధ్యమని వెల్లడించారు. ప్రత్యేకించి మహిళలకు మహాశక్తి పేరుతో అనేక సంక్షేమ పథకాలను చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంలో ధరలు రోజురోజుకీ పెరుగుతున్నా ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. వచ్చే ఎన్నికలలో వైసిపికి తగిన గుణపాఠం చెప్పి టిడిపికి విజయం చేకూర్చి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి బేరా వేణమ్మ, తూర్పుగోదావరి జిల్లా మహిళా అధ్యక్షులు శేషారత్నం, పెదపూడి మండల అధ్యక్షురాలు సత్యవతి, రాష్ట్ర డ్వాక్రా, అంగన్వాడీ సాధికారిక కమిటీ ఉపాధ్యక్షురాలు సుభాషిణి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా గంగాధర చౌదరి, టీడీపీ మండల అధ్యక్షులు జుత్తుక కృష్ణ, , టీడీపీ నాయకులు శారద, తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి సానా శ్రీను పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన అటవీ అధికారులు

ప్రజాశక్తి-రౌతులపూడి

అనకాపల్లి జిల్లా బామిడికలోదు లో గల మైనింగ్ ప్రాంతాన్ని అటవీ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. సిసిఎఫ్ సర్వనన్, రాజహేంద్రవరం డిఎఫ్ఒ ఎంవి. ప్రసాద్, ఎఫ్ఆర్ఓ దుర్గా రాంప్రసాద్, ఎఫ్ఎస్ఒ నాగేశ్వరరావు తదితరుల బందం సరుగుడు లెటర్ రైట్ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు ఈ లెటర్ తవ్వకాలపై ఇటీవల ఎన్‌జిటికి ఫిర్యాదు చేయడంతో సోమవారం పరిశీలించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

'స్పందన'కు 3 అర్జీలు

ప్రజాశక్తి- రామచంద్రపురం

ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమం లో 3 అర్జీలు వచ్చాయని కార్యాలయం అధికారులు తెలిపారు. వాటిలో వికలాంగుల పెన్షన్ (రూ.5వేలు) మంజూరు చేయాలని, ఆక్రమణ తొలగించాలని, మురుగు నీరు పోవుటకు మార్గము కల్పించాలని అర్జీలు వచ్చినట్లు కార్యాలయ అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ఆర్‌డిఒ పి.సింధు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అండాశయలో కంతి తొలగింపు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కిమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ఒక బాలికకు అండాశయంలో కంతిని శస్త్రచికిత్స చేసి తొలగించారు. వివరాలు ఇవి.. మల్కిపురం కి చెందిన 12 సంవత్సరముల బాలిక కడుపు నొప్పి, వాంతులు సమస్యతో కిమ్స్ హాస్పిటల్ అత్యవసర వైద్య సేవల విభాగానికి వచ్చారు. ఆమెకు పరీక్షలు స్కానింగ్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ వరద, ఆ బాలిక అండా శయంలో సుమారు 17 సెం.మీ. వ్యాసం ఉన్న కంతి మెలికలు తిరిగి ఉన్నట్లు గమనించారు. సర్జరీ చేసి కంతి తొలగించాలన్నారు. సర్జరీ కొరకు అవసరమైన పరీక్షలు చేసిన తరువాత గైనకాల జిస్టులు డాక్టర్ వరద, డాక్టర్ మానస మత్తు వైద్యులు డాక్టర్ సౌమ్య లతో కూడిన వైద్య బృందం ఆ బాలికకు 'ఎక్సప్లోరేటరీ లాప్రోటమి' సర్జరీ చేసి సుమారు ఒక కిలో బరువు గల అండాశయ కంతిని విజయ వంతంగా తొలగించారు. సర్జరీ తరువాత ఆ బాలిక కోలుకుంటోందని, మూడు రోజుల వైద్య పర్య వేక్షణ అనంతరం ఇంటికి పంపుతారని గైనకా లజిస్ట్ డాక్టర్ వరద తెలిపారు. క్లిష్టమైన సర్జరీ ద్వారా కంతిని తొలగించిన వైద్య బందాన్ని కిమ్స్ చైర్మన్ కెవివి.సత్య నారాయణ రాజు, ఎండి రవి కిరణ్ వర్మ, కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య అభినందించారు. డాక్టర్ వరద మాట్లాడుతూ చాల మంది స్త్రీలు అవగా హనా లోపం వల్ల ఇటువంటి సమస్యలకు గురవుతు న్నారని, అశ్రద్ధ చేయ కుండా డాక్టర్‌ను సంప్ర దించి తగిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా తొలి దశలో తెలుసు కొని చికిత్స చేయించుకునే అవకాశం ఉందన్నారు.